TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

## తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 81 ఆదివారం, ఏప్రిల్ 19, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

# బెంగాల్ లో అధికారం పక్కా వారిదే

## ఆ పార్టీ సీన్ రివర్స్ పబ్లిక్ మూడ్ క్లియర్

**పశ్చిమ బెంగాల్ :**పశ్చిమ బెంగాల్ లో తొలి విడత పోలింగ్ కు కౌంట్ డౌన్ కొనసాగుతోంది. పోలింగ్ సమీపిస్తున్న వేళ పోరు ప్రతిష్ఠాత్మకంగా మారుతోంది. అధికారం నిలబెట్టుకొనేందుకు మమతా.. ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో బీజేపీ హోరా హోరీగా ముందుకు వెళ్తున్నాయి.అయితే, బెంగాల్ లో ప్రజలు ఎవరి వైపు... అధికారం ఎవరికి దక్కుతుందనే అంచనాలను ప్రముఖ అధ్యయన సంస్థ ప్రజా నాడి తెలుసుకునే ప్రయత్నం చేసింది. కీలక అంశాలను వెల్లడించింది.

పశ్చిమ బెంగాల్ లో మమత వర్సస్ బీజేపీ పోరు నువ్వా నేనా అన్నట్లుగా సాగుతోంది. 2021 లోనే ఈ రెండు పక్షాల మధ్య రాజకీయ యుద్ధం తారా స్థాయిలో జరిగింది. అప్పటి నుంచే 2026 ఎన్నిక లే లక్ష్యంగా రెండు వైపులా వ్యూహాలు అమలు చేసారు. మమతా తన పాలన వైపే ప్రజలు మొగ్గు చూపుతున్నారనే ధీమాతో ఉన్నారు. అయితే, చొరబాట్లు.. ప్రభుత్వం పైన వ్యతిరేకత.. హిందుత్వ అజెండా తమకు కలిసి వస్తుందని బీజేపీ లెక్కలు వేస్తోంది. ప్రధాని మోదీ సహా ముఖ్య నేతలంతా బెంగాల్ లో ప్రచారం కోసం ప్రత్యేక వ్యూహాలు సిద్ధం



చేసుకున్నారు. ఎన్నికల షెడ్యూల్ తరువాత మమతకు అనుకూలంగా ఉన్న పలువురు అధికారులను బదిలీ చేసారు. కాగా.. బెంగాల్ ఎన్నికల్లో ప్రజాభిప్రాయం ఏంటనేది ప్రముఖ ఎన్నికల అంచనా సంస్థ ఎస్ఏఎస్ వెల్లడించింది. 2021 లో ఈ సంస్థ వెల్లడించిన అంచనాలకు తగినట్లుగా దాదాపుగా ఫలితాలు వెల్లడయ్యాయి.ఇక, ఈ సారి ఎన్నికల్లో హోరా హోరీ పోరు ఉన్నా... బెంగాల్ ఓటర్లు మమతకే పట్టం కట్టడం ఖాయమని ఈ సర్వే తేల్చేసింది. బెంగాల్ లో నాలుగు ప్రాంతాల లెక్కన ఈ సర్వే అన్ని వయసు .. వర్గాల వారీగా నిర్వహించింది. అందులో మమతకు చెందిన టీఎంసీ 170 -195 స్థానాలు గెలిచే అవకాశం ఉందని అంచనాగా వెల్లడించింది. 294 స్థానాలు ఉన్న బెంగాల్ అసెంబ్లీలో 146 మేజిక్ ఫిగర్. కాగా, బీజేపీకి 107 - 130 స్థానాలు వస్తాయని అంచనా వేసింది. ఇతరులకు 2-6 వరకు వచ్చే అవకాశం ఉందని వివరించింది. మమత ద్వారానే పశ్చిమ బెంగాల్ గుర్తింపు కొనసాగుతుందని మెజార్టీ ప్రజలు భావిస్తున్నట్లు సర్వేలో తేలింది. ప్రధాని మోదీ, అమిత్ షా మినహా స్థానిక నాయకత్వం పైన బెంగాల్ ప్రజల్లో ఆదరణ కనిపించటం లేదు. బీజేపీ లో ముఖ్య నేతల అంతర్గత కలహాలు పార్టీకి నష్టం చేస్తున్నాయి. దీంతో.. మరోసారి ఖచ్చితంగా మమతా బెనర్జీ ప్రభుత్వం ఏర్పాటు చేయటం ఖాయమని ఈ ఎన్నికల అధ్యయన సంస్థ విశ్లేషిస్తోంది.

# బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్..

## కేంద్రమంత్రికి సీఎం రేవంత్ వినతి



**హైదరాబాద్ :**తెలంగాణలో పారిశ్రావి ౹కాబి, వృ ౢకి కొత్త దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. రాష్ట్రాన్ని గ్రీన్ ఇండస్ట్రియల్ హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఢిల్లీలో జరిగిన ఈ కీలక సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి సహాయ మంత్రి రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను వివరించారు.ఈ సందర్భంగా బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సీఎం ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. గ్రీన్ స్టీల్ ఉత్పత్తి ద్వారా కార్బన్ ఉద్గారాలు తగ్గి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడటంతో పాటు దేశంలో ఉక్కు కొరతను తగ్గించవచ్చని ఆయన వివరించారు. అంతేకాకుండా పాత వాహనాల స్క్రాప్‌ను ఉపయోగించి ఉక్కును రీసైక్లింగ్ చేసే ఆధునిక పరిశ్రమను తెలంగాణలో ఏర్పాటు చేయాలని కూడా కోరారు. ఇది సర్క్యులర్ ఎకానమీకి బలాన్నిస్తూ, వ్యర్థాలను విలువైన వనరులుగా మార్చే దిశగా కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.అలానే 'తెలంగాణ రైజింగ్-2047' విజన్‌లో భాగంగా రాష్ట్రాన్ని పరిశ్రమల కేంద్రంగా తీర్చిదిద్దే ప్రణాళికలను సీఎం కేంద్ర మంత్రులకు వివరించారు. ఇప్పటికే ఉన్న మౌలిక వసతులు, నైపుణ్య మానవ వనరులు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం వల్ల హైదరాబాదు దేశ పారిశ్రామిక ఉత్పత్తికి ప్రధాన కేంద్రంగా ఎదగగలదని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను భవిష్యత్ పరిశ్రమల హబ్‌గా అభివృద్ధి చేయాలని సీఎం సూచించారు.

## ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయి

### : కిషన్‌రెడ్డి



**ఢిల్లీ, ఏప్రిల్ 18 :** నియోజకవర్గాల పునర్విభజన బిల్లు, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోవడం దురదృష్టకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ బిల్లులను అడ్డుకోవడం చారిత్రాత్మక తప్పిదమని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోతాయని విమర్శించారు. ఈరోజు(శనివారం) ఢిల్లీ వేదికగా మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఈ బిల్లులను ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ప్రజలకు ఇండియా కూటమి నేతలు చెప్పలేకపోయారని పేర్కొన్నారు.ఆ బిల్లులో కాంగ్రెస్‌ది ద్వంద్వ వైఖరి..50 శాతం సీట్లు పెంచాల్సిన అవసరం ఉందని చెప్పామని, ఈ విషయంపై అన్ని పార్టీలతో తాము మాట్లాడామని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. లోక్‌సభలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు తెలియజేసే ప్రయత్నం చేశామని తెలిపారు. ఈ బిల్లులపై కేంద్ర ప్రభుత్వం స్పష్టంగా ఒక పార్టీకి సంబంధించిన అంశం కాదని చెప్పిందని అన్నారు. ఇండియా కూటమి నేతలు కుట్ర చేసి మహిళా రిజర్వేషన్ బిల్లు, నియోజకవర్గాల బిల్లును అడ్డుకున్నారని ఆగ్రహించారు. కాంగ్రెస్ అనేకసార్లు మహిళా రిజర్వేషన్ బిల్లులో ద్వంద్వ వైఖరి అవలంబించిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ఇప్పటి వరకు 7 సార్లు బిల్లు పాస్ కాకుండా అడ్డుకుందని కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన బీజేపీ ఎంపీ క్షమాపణ చెప్పాలి

### : హరీష్‌రావు

**జగిత్యాల :** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు.తెలంగాణ సమాచారంబీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీ లు



ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.మహిళా బిల్లు విషయం లో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు.ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.

## ధరణి సమస్యలు భూ-భారతితో పరిష్కారం

### : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చాట్‌లో పలు కీలక అంశాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. భూముల ధరల పెంపు, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, రెవెన్యూ పాలసీ వంటి విషయాలపై స్పష్టత ఇచ్చారు. మంత్రి మాట్లాడుతూ, త్వరలోనే భూముల మార్కెట్ విలువలను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ల్యాండ్ వ్యాల్యూ పెంపు జరగలేదని, త్వరలో ఈ విషయంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.కేబినెట్ విస్తరణపై చర్చధరణి పోర్టల్‌కు సంబంధించిన సమస్యలను 'భూ-భారతి' ద్వారా పరిష్కరించనున్నట్లు వెల్లడించారు. భూముల రిజిస్ట్రేషన్‌ను మ్యాప్‌తో అనుసంధానం చేస్తూ ఈ నెల 20వ తేదీ నుంచి కొత్త విధానం ప్రారంభమవుతుందని చెప్పారు. మ్యాప్‌తో కూడిన తొలి రిజిస్ట్రేషన్ పాలేరు ప్రాంతంలో ప్రారంభం కానుందని తెలిపారు. రెవెన్యూ శాఖలో కొత్త పాలసీ తీసుకురావడానికి కసరత్తు జరుగుతోందని, త్వరలోనే దీనిపై పూర్తి వివరాలు వెల్లడిస్తామని మంత్రి చెప్పారు. అలాగే కేబినెట్ విస్తరణపై చర్చ జరుగుతోందని, అది విడతల వారీగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. నామినేటెడ్ పోస్టుల భర్తీ కూడా త్వరలోనే పేర్కొన్నారు.

# డీలిమిటేషన్‌ను అందుకే అడ్డుకున్నాం

### : రాహుల్ గాంధీ



**పొన్నేరి:** మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లు పార్లమెంటులో వీగిపోవడంపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ స్పందించారు. మహిళా రిజర్వేషన్ల వెనుక నియోజకవర్గాల పునర్విభజన దాగి ఉందని, రిజర్వేషన్ల పేరుతో పునర్విభజన బిల్లును ఆమోదించుకోవాలని కేంద్రం చూసిందని అన్నారు. ఈ డీలిమిటేషన్ బిల్లుతో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గిపోతుందని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తిరువళ్లూరు జిల్లా పొన్నేరిలో జరిగిన ర్యాలీలో రాహుల్ శనివారంనాడు పాల్గొన్నారు.తమిళ భాష, సంస్కృతిని దెబ్బతీసేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ గత కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నాయని రాహుల్ విమర్శించారు. తమిళనాడుతో తనకున్న అనుబంధాన్ని వివరిస్తూ 'చాలా ఏళ్లుగా తమిళనాడు ప్రజలతో నాకు అనుబంధం ఉంది. నేను తమిళనాడులో పుట్టలేదు. నా కుటుంబం కూడా తమిళనాడు నుంచి వచ్చినది కాదు. అయినప్పటికీ ఇది నా సొంతిల్లులా అనిపిస్తుంది. తమిళ భాష, సంస్కృతిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ దాడికి ప్రయత్నిస్తున్నాయి. వీళ్లకెంత ధైర్యం అని నాకు అపిస్తుంటుంది' అని రాహుల్ అన్నారు.పార్లమెంటులో పరిణామాలపై మాట్లాడుతూ, కొత్త బిల్లు పేరుతో వాళ్లు పార్లమెంటు ముందుకు వచ్చారని, దానిని మహిళా బిల్లు అని చెబుతున్నారని, అయితే మహిళా బిల్లును 2023లోనే ఆమోదించడం జరిగిందని తెలిపారు. బిల్లు వెనుక అసలు ఉద్దేశం నియోజకవర్గాల పునర్విభజనేనని అన్నారు. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గించడం, దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలను బలహీనపరచడం బిల్లు ఉద్దేశమని, అందువల్లే ఆ బిల్లును తాము ఓడించామని చెప్పారు. భారతదేశం రాష్ట్రాల యూనియన్ అనీ, అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాలని, కేంద్రంలో ప్రతి రాష్ట్రానికి మాట్లాడే అవకాశం, భాష, సంప్రదాయాలను స్వేచ్ఛగా ప్రకటించుకునే వీలుండాలని అన్నారు. బీజేపీ పాలనా విధానం ఇందుకు భిన్నంగా ఉందని, ప్రధానమంత్రి ఒకే దేశం, ఒకే నేత, ఒకే భాష, ఒకే ప్రజ అంటూ రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని విమర్శించారు. కేంద్రం గుత్తాధిపత్యాన్ని తమ కూటమి అడ్డుకుంటుందని చెప్పారు.ఢిల్లీ నుంచి తమిళనాడును శాసించాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుకుంటున్నాయని రాహుల్ విమర్శించారు. అయితే ఇందుకు తాము ఎంతమాత్రం అనుమతించేది లేదన్నారు. తమిళనాడు తన భవిష్యత్తును తానే నిర్దేశించుకుంటుందని, తమిళ సంస్కృతి, హక్కులు, భాషా పరిరక్షణలో తాము ప్రజలకు బాసటగా ఉంటామని చెప్పారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 23న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

# కూటమి రాజ్యసభ అభ్యర్థులు ఖరారు అనూహ్య ఎంపిక..!?



**అమరావతి :**ఏపీలో రాజకీయ లెక్కలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. 2029 ఎన్నికలే లక్ష్యంగా పార్టీ లు పావులు కదుపుతున్నాయి. కొత్త వ్యూహాలు అమలు చేస్తున్నాయి. కూటమి పార్టీలు రాజ్యసభ అభ్యర్దుల ఖరారు పైన ఒక అంచనాకు వచ్చాయి. ఏపీ నుంచి ఖాళీ అవుతున్న నాలుగు రాజ్యసభ స్థానాలు కూటమికే దక్కనున్నాయి. అందులో మూడు పార్టీలు సీట్లను పంచుకోవటం పైన లెక్క ఖరారైంది. అదే విధంగా అభ్యర్దులు దాదాపు ఫిక్స్ అయ్యారు.ఏపీ నుంచి రాజ్యసభలో నాలుగు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ నాలుగు సీట్లు కూటమి కే దక్కనున్నాయి. దీంతో.. ఈ నాలుగు సీట్లలో రెండు టీడీపీ, బీజేపీ- జనసేన చెరో సీటు దక్కేలా నిర్ణయానికి వచ్చారు. ప్రస్తుతం వైసిపి నుంచి రాజ్యసభ సభ్యులుగా ఉన్న ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమళ్ నత్వాని, టిడిపి నుంచి సానా సతీష్ పదవీ కాలం వచ్చే జూన్ 21తో ముగియనుంది. వీరిలో టీడీపీకి దక్కే రెండు స్థానాల్లో సానా సతీశ్ కు తిరిగి రెన్యువల్ చేయాలని దాదాపు నిర్ణయించారు. టీడీపీకి మరో సీటు దక్కనుంది. ఆ సీటును భారత్ బయోటెక్ సంస్థ అధినేత యల్లా కృష్ణ కు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఈ పేరు దాదాపు ఖరారైనట్లు పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, భాష్యం విద్యాసంస్థల అధినేత భాష్యం రామకృష్ణ.. మాజీ ఎంపీ గల్లా జయదేవ్ సైతం రేసులో ఉన్నారు. అదే విధంగా బీజేపీ నుంచి ఒక స్థానానికి అవకాశం నట్లు సమాచారం.

## ఇరాన్‌పై మళ్లీ బాంబులు పడతాయ్: ట్రంప్



**అమెరికా :** అమెరికా అధ్యక్షుడు ఇరాన్‌తో జరుగుతున్న చర్చలపై మరోసారి కఠిన హెచ్చరికలు జారీ చేసి అంతర్జాతీయ రాజకీయాల్లో ఉద్రిక్తతను పెంచారు. ఆరిజోనాలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, బుధవా రంలోగా తమతో ఒప్పందం కుదు ర్చుకో వాలని స్పష్టం చేశారు. లేకపోతే మళ్లీ బాం బు దాడులకు దిగుతామని హెచ్చరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కాల్పుల విరమణ ఈ నెల 21తో ముగియనుండటంతో ఈ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ట్రంప్ వ్యాఖ్యల ప్రకారం, ఒప్పందం కుదరని పక్షంలో కాల్పుల విరమణను పొడిగించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి. ఇప్పటికే ఇరు దేశాలు చర్చల దిశగా అడుగులు వేస్తున్న నేపథ్యంలో, ఇస్లామాబాద్‌లో అమెరికా-ఇరాన్ ప్రతినిధుల మధ్య కీలక సమావేశం జరగనున్నట్లు సమాచారం. ఈ చర్చలు విఫలమైతే పశ్చిమ ఆసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు.ఇదిలా ఉంటే సముద్ర మార్గాలపై కూడా అమెరికా తన ఒత్తిడిని కొనసాగిస్తోంది. ముఖ్యంగా హ్‌త్తీఖఆ శీట ౹శీతీఎబఓ గుండా ఇరాన్ నౌకల రాకపోకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ తెలిపారు. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన ఈ మార్గంపై ఉద్రిక్తతలు కొనసాగడం అంతర్జాతీయ మార్కెట్లను ప్రభావితం చేసే అవకాశం ఉంది.

## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉదయ్ సామినేని



**ఖమ్మం :-** కార్యదీక్షకు నిజమైన ప్రతిరూపంగా, ప్రజా సంక్షేమం, అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ఖమ్మం నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలిపిన కృషివలయుడు, నిరాడంబరుడు, అజయ్ అన్నా అంటే ఒక భరోసాగా నిలిచే వ్యక్తి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా యువజన విభాగం నాయకులు ఉదయ్ సామినేని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉదయ్ సామినేని మాట్లాడుతూ యువతకు ఐకాన్ గా, పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పువ్వాడ అజయ్ అన్న ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని, అజయ్ అన్న పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని యువతకు ఉదయ్ పిలుపునిచ్చారు.

## CBSE ఫలితాలలో మిలీనియం స్కూల్ లో బంజారా ముద్దుబిడ్డ నునావత్ రాజన్న కుమారుడు నునావత్ ఈశ్వర్ నాయక్ 449 మార్కులు సాధించాడు




**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 18 న్యూస్**

గుండ్ల సింగారం నివాసి నునావత్ రాజన్న కుమారుడు ఈశ్వర్ నాయక్ విద్యార్థి ఏకచత్రాధిపత్యం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ లో పదవ తరగతి ఫలితాల్లో మిలీనియం స్కూల్ లో నూనావత్ రాజన్న కుమారుడు ఈశ్వర్ నాయక్ చక్కటి ప్రతిభ చూపి అత్యున్నత మార్కులు 449 సాధించారు. ఈ ఫలితాలు ప్రకటించిన అనంతరం రెండోవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, మానస రవి, వసంత వెంకట్, వనిత రవినాథ్, మౌనిక మురళి మరియు కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై పెట్టుకున్నటువంటి ఆశలు నెరవేర్చడంలో మా సహకారం ఎల్లవేళలా కృషి చేస్తాయని తెలిపారు. కేవలం పాఠ్య పుస్తకాల్లోని అంశాలని బోధించడమే కాకుండా విద్యార్థులు స్వయం సృజనాత్మక శక్తిని పెంపొందించుకొని పాఠ్యేతర అంశాలపై కూడా పట్టు సాధించినప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. చక్కని ప్రతిభ చూపిన విద్యరిని విద్యార్థులు భవిష్యతులో కూడా రాణించి ఉన్నత స్థాయిలో ఉండలిని ఆకాంక్షించారు. మీ తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని పై చదువుల్లో స్టేట్ ర్యాంకులు సాధించాలని డాక్టర్లు ఇంజనీర్లుగా ముందంజలో ఉండాలని కోరుకుంటూ మా బంజారా ముద్దుబిడ్డ గుండ్ల సింగారం నివాసి అయిన నునావత్ రాజన్న కుమారుడు ఈశ్వర్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన గ్రామ ప్రజలు బంధుమిత్రులు.

## సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న జగ్గారెడ్డి.



**సంగారెడ్డి, ఏప్రిల్ 18,మన మహతి న్యూస్:** సదాశివపేట పట్టణం లోని హజరత్ మహబూబ్ పాశ దర్గా లో జరిగిన ఉర్సు ఉత్సవాల్లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. గత మూడు రోజులు గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ దర్గా లో హజరత్ సయ్యద్ షా మహమ్మద్ సాహబ్ 422 వ ఉర్సే షరీఫ్ మరియు హజరత్ మహబూబ్ పాశ 52 వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు సంయుక్తంగా జరిగాయి. ఉత్సవాల్లో భాగంగా జరిగిన కవ్వాలి కార్యక్రమం ఆహుతులను అలరించింది. కవ్వాలి కార్యక్రమం నిర్వాహకులను, దర్గా కమిటీ సభ్యులను జగ్గారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయని, కవ్వాలి కార్యక్రమం బాగుందని నిర్వాహకులను అభినందించారు.

# చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా పసుపులేటి బ్రహ్మయ్య సేవా సమితి ఎన్నారై కోవేట్ అధ్యక్షులు ఎన్ పి .రవి శేఖర్ ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం

**రాజంపేట నియోజకవర్గం**





**మన మహతి న్యూస్**

కువైట్ ఎన్ ఆర్ ఐ ప్రముఖ సేవా కార్యక్రమం నిర్వహించబడుతోంది. నారా చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని పసుపులేటి బ్రహ్మయ్య సేవా సమితి ఆధ్వర్యంలో, ఎన్.ఆర్.ఐ టిడిపి కువైట్ సహకారంతో గల్ఫ్ కౌన్సిలర్ వెంకట్ కోదూరి నేతృత్వంలో ఏప్రిల్ 17న ఆదాన్ హాస్పిటల్‌లో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవా సమితి, నేషనల్ ఫౌండేషన్ సేవా సమితి, సుగువాసి యువసేన, జనం మనం సేవా సమితి, యంగ్ టైగర్ తారక్ సేవా సమితి, ఎన్టీఆర్ పరిటాల ట్రస్ట్ తదితర అనేక సేవా సంస్థలు భాగస్వామ్యంగా నిలుస్తున్నాయి. ఈ మహా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని తెలుగుదేశం కార్యకర్తలు, కూటమి కార్యకర్తలు, ప్రజలందరినీ రాజంపేట టీడీపీ యువనేత పసుపులేటి వీర పవన్ కుమార్ పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే ఈ మహత్తర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని సేవా స్ఫూర్తిని చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బెజవాడ నాగేష్ సుండు బాలిరెడ్డి రమేష్ నాయుడు రెడ్డి శేఖర్ రాయల్ కే మహబూబ్ బాషా జీలన్ బాషా నారాయణమ్మ అంజలి రాజు తిరుపతి అంజలి నాయుడు జి నరసింహులు ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# గూడూరు నియోజకవర్గం సాధనకై ఉద్యమిస్తాం..

**23న "చలో గూడూరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..**






**తేదీ: 18 ఏప్రిల్ 2026.**

**గూడూరు** మండలాన్ని ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న గూడూరు అంగడి సెంటర్‌లో నిర్వహించనున్న యువజన జేఏసీ భారీ సమావేశాన్ని విజయవంతం చేయాలని యువజన జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.
శనివారం గూడూరు మండల కేంద్రంలోని అంగడి ఆవరణలో నిర్వహించిన యువజన జాయింట్ యాక్షన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య సలహాదారులు పెదకాసు కుమారస్వామి, వాంకుడోత్ కటార్ సింగ్, కాయితోజు దేవేంద్ర చారి మాట్లాడుతూ --- నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కొత్తగూడ, గంగారాం, కేసముద్రం, గూడూరు మండలాలను కలిపి గూడూరు నియోజకవర్గంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.
ఈ లక్ష్య సాధన కోసం పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఒక్కటై పోరాటానికి సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు . ఈ నేపథ్యంలో ఈ నెల 23న గూడూరు మండల కేంద్రంలో జరిగే "చలో గూడూరు" కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.
ఈ సమావేశానికి వివిధ కుల సంఘాలు, యువజన, విద్యార్థి, ఉపాధ్యాయ సంఘాలు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గూడూరు మండలంలోని అన్ని గ్రామాల నుంచి యువకులు, విద్యావంతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలల నివాళులర్పించారు.
అనంతరం యువజన జేఏసీ స్టీరింగ్ కమిటీని ఎన్నుకున్నారు.
ముఖ్య సలహాదారులుగా..
పెదకాసు కుమార స్వామి, వంకుడోత్ కటర్ సింగ్, కాయితోజు దేవేంద్ర చారి, కొట్టెం ముఖర్జీ, దారావత్ కిషన్, నామని సదానందం, అక్కినపల్లి సదయ్య లు
యువజన జేఏసీ స్టీరింగ్ కమిటీ సభ్యులుగా
బానోత్ రామన్న నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఎండీ రహీం పాషా పెసరి శివ, పొడిశెట్టి సురేష్,భాషిపాక నవీన్ చీదురు హరీష్ బానోత్ విజయ్ కుమార్ నూకల అశోక్, జల్లి యాకయ్య, మాలోత్ రాజారాం, ముదురు బిక్షపతిమండల కుమార్, పాపని రమేష్ పుట్ట ఐలయ్య, భూపతి శ్రీనివాస్ దోమ రాము, దారా రఘు, బందెల అనిల్, తదితరులను ఎన్నుకున్నారు.

# తెలంగాణకు బీజేపీ భేషరతుగా క్షమాపణ చెప్పాలి

**: అనిల్ కుమార్ యాదవ్**

**శేరిలింగంపల్లి మన మహతి న్యూస్ ఏప్రిల్ 18:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావాన్ని అవమానిస్తూ దేశ పార్లమెంట్ లోక్ సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.
దేశంలో మతం, కులం, ప్రాంతం ఆధారితంగా విభజన అరాజకీయం చేస్తున్న బీజేపీ పార్టీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఇవ్వకుండా మోసం చేస్తూ, ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పార్లమెంట్ లో తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా చందానగర్ లో కాంగ్రెస్ నాయకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తీక్ మాట్లాడుతూ వెంటనే బీజేపీ ఎంపీలు తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని, తేజస్వీ సూర్యను పార్లమెంట్ నుండి బహిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ ను బలపర్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సమన్వయకర్త రఘునందన్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ రఘుపతి రెడ్డి, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి హరి కిషన్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయాజ్ ఖాన్, నల్ల సంజీవ్ కుమార్ , అజం, మహిందర్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు చంద్రమౌళి నాగరాజు,వినయ్, లవాన్,డేవిడ్, రోహిత్, ముజహిత్ మరియు మహిళా నాయకురాలు జయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే హానరోరియం చెల్లించాలి

**మన మహతి న్యూస్ టేకులపల్లి**



రాష్ట్ర ప్రభుత్వం 2024 నవంబర్ లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే విధులలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్ కు నేటి వరకు హానరోరియం చెల్లించకపోవడం విచారకరమని,వెంటనే చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్,పిఆర్టియు టీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ మోతిలాల్ నాయక్, టీజీటీటీఎఫ్ మండల అధ్యక్షులు బాదావత్ పూల్ సింగ్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ లోని రైతు వేదికలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 2027 సెన్సస్ విధుల శిక్షణా తరగతులలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధ్యాయులతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేయించుకొని వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెల్లించవలసిన హానరోరియం ఒకటిన్నర సంవత్సరాలు అయినప్పటికీ చెల్లించకపోవడం బాధాకరమని,వెంటనే చెల్లించాలని,రాష్ట్రం మొత్తం మీద సుమారు 50 కోట్ల రూపాయలు మాత్రమే అవుతున్నప్పటికీ వాటిని సర్దుబాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం చేయడం లేదని,ఇది ప్రభుత్వానికి పెద్ద భారం కాదని,ఉపాధ్యాయ సంఘాలు అనేకసార్లు ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ చెల్లిస్తామని చెబుతూ చెల్లించకుండా ఉండడం సరైనది కాదని అన్నారు.వెంటనే చెల్లించకపోతే ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.వెంకట్ రామ్, యం.మోహన్ రావు, డి.వీరన్న, కే.భిక్షమయ్య, జి.రాంబాబు, బి.సునీత,శ్రీలక్ష్మి,సుభద్ర,రాధ, అంజలి,రామకోటేశ్వరి, సరస్వతి,అబ్బయ్య, సులోచన,వాలమ్మ,వెంకటేశ్వర్లు,బాలు, మూన, రాంబాబు,శంకర్,బాలాజీ పాల్గొన్నారు

# సంగారెడ్డిలో కాంగ్రెస్ ర్యాలీ -- డీలిమిటేషన్ బిల్లుపై నిరసన.








**సంగారెడ్డి, ఏప్రిల్ 18,మన మహతి న్యూస్ :**సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డీలిమిటేషన్ బిల్లు, మహిళా బిల్లులో ఉన్న లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఐబీ నుంచి పాత బస్ స్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ జరిగింది. అనంతరం టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తో . జగ్గా రెడ్డి ఆధ్వర్యంలో డీలిమిటేషన్ బిల్లు ప్రతులను కార్యకర్తలు దహనం చేశారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు వేల కిలోమీటర్లు పాదయాత్రలు చేస్తుంటే, నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం దేవుడి పేరుతో ఓట్ల రాజకీయాలు చేస్తోందని విమర్శించారు.డీలిమిటేషన్ ప్రక్రియను ఇష్టానుసారంగా నిర్వహిస్తున్నారని, ఈ బిల్లు అమల్లోకి వస్తే దేశానికి తీవ్ర నష్టం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై రాహుల్ గాంధీ ముందుగానే హెచ్చరించారని తెలిపారు. ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు ఆయన పార్లమెంట్‌లో పోరాటం చేస్తున్నారని అన్నారు.అదే విధంగా, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పార్లమెంట్‌ను కేవలం ఎన్నికల ప్రయోజనాల కోసమే ఉపయోగిస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు ప్రధాని మోడీ సిద్ధంగా లేరని విమర్శించారు.పెట్రోలు, డీజిల్, బంగారం, ఎరువుల ధరలు పెరిగాయని, రైతులకు ఉపయోగపడే పథకాలు అమలు కావడం లేదని జగ్గారెడ్డి అన్నారు. దేశ ప్రజలు ఈ విషయాలను గమనించి, తమ హక్కులను కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి లక్ష్మీదేవిపల్లి మండలంలో నిరసన ర్యాలీ



**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల సంయుక్త చర్యా సంఘం పిలుపు మేరకు ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిరసన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని కరవు భత్యాలు, వేతన సవరణలు, పెండింగ్ బకాయిలు సహా తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వంపై నినాదాలు చేశారు. అనంతరం ర్యాలీగా వెళ్లి లక్ష్మీదేవిపల్లి మండల తహసీల్దార్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల హక్కుల కోసం భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు.

# ఎంజేపివిసి ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో వేసవి కాలం పది రోజుల శిక్షణ శిబిరం కెవి నరసింహ

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గ.ఎంజేపివిసి ఆధ్వర్యంలో మక్తల్ అసెంబ్లీ పరిధిలో కృష్ణ. మాగనూర్. మక్తల్ ఉట్కూర్ నర్వ మండలంలలో ఆసక్తి గలవారికి వేసవి కాలం పది రోజుల శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నాం అని ఎంజేపివిసివ్యవస్థపాక అధ్యక్షులు కెవి నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు ఈ శిక్షణ కార్యక్రమం పాటలు ఎలా రాయాలి నేర్పించడం



పాటలు ఎలా పాడాలి నేర్పించడం
కవితలు ఎలా రాయాలి నేర్పించడం
స్టేజ్ పై ఎలా మాట్లాడాలి నేర్పించడం
స్వచ్ఛమైన రైటింగ్ నేర్పించడం
సోసియల్ మీడియా పై అవగాహనా
మోటివేషన్ శిక్షణ
నిలువు రాళ్ళను సందర్శించి వాటి యొక్క చరిత్ర తెలుసుకోవడం

తెలిపిన అంశాల పై పది రోజులు ఉంటుంది అని ఈ శిక్షణకు గాను 8వ తరగతి నుండి డిగ్రీ పూర్తి చేసిన వారు పాల్గొనవచ్చు అని తెలిపారు పాల్గొనాలి అని అనుకునేవారు 20/4/2026 సోమవారం ఉదయం నుండి 10/5/2026 ఆదివారం సాయంత్రం వరకు ఫోన్ పే గూగుల్ పే నంబర్ 9393203075 కు 111 రూపాయలతో మీ పేరును రిజిస్టర్ చేసుకోగలరు అని తెలిపారు రిజిస్టర్ చేసుకున్న తరువాత 11/5/2026 సోమవారం నాడు శిక్షణ స్థలం ఎక్కడ సమయం శిక్షణ ఇచ్చేవారి సంబందించిన పూర్తి వివరాలు వెల్లాడిస్తాం అని తెలిపారు ఈ శిక్షణలో మంచి ప్రతిభను కనబరిచిన వారికి ఆకర్షనియమైన బహుమతులు ఇవ్వడం జరుగుతుంది కావున మక్తల్ అసెంబ్లీ పరిధిలో ఉన్న ప్రతిభ వంతులు వెంటనే మీ పేరును నమోదు చేసుకోగలరు అని ఎంజేపివిసి వ్యవస్థపాక అధ్యక్షులు కెవి నరసింహ తెలిపారు

కెవి నరసింహ ఎంజేపివిసి వ్యవస్థపాక అధ్యక్షులురైటర్ సింగర్ ఆర్టిఐ. ఆక్టివిస్ట్ 9393203075

# తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం

**- మల్లన్న పోరాటంతోనే కులగణన నివేదిక విడుదల: పనగట్ల చక్రపాణి గౌడ్**



**మన మహతి న్యూస్ కాప్రా ఏఎస్ రావు నగర్, ఏప్రిల్ 18:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నివేదికను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సైనిక్‌పురి చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాజ్యాధికార పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించాయి. పార్టీ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు పనగట్ల చక్రపాణి గౌడ్ ఆధ్వర్యంలో, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ప్రభుత్వం మెడలు వంచిన మల్లన్న:ఈ సందర్భంగా చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణలో కులగణన జరగాలని, ఆ వివరాలను బహిర్గతం చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నిరంతరం పోరాటం చేశారని కొనియాడారు. “ప్రభుత్వం కులగణన చేసినప్పటికీ, ఆ లెక్కలను ప్రజల ముందు ఉంచకుండా దాటవేత ధోరణి ప్రదర్శించింది. కానీ మల్లన్న శాసనమండలి వేదికగా, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రభుత్వాన్ని నిలదీసి, మెడలు వంచి నివేదికను పబ్లిక్ డొమైన్‌లో పెట్టేలా చేశారు” అని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా మల్లన్న నాయకత్వంలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.పాల్గొన్న ముఖ్య నేతలు:ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ అధ్యక్షులు సింగం అరుణ్ పటేల్, మహిళా విభాగం అధ్యక్షురాలు నీరుడు షాలిని, జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి ప్రవీణ్, అప్పల అభిరామ్, కార్మిక విభాగం ఉపాధ్యక్షులు రచ్చలమల్ల లక్ష్మణ్, అనిల్, యూత్ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, కార్యదర్శి నర్సింగ్, బాబు, సహాయ కార్యదర్శులు జి. కృష్ణ, అధికార ప్రతినిధి మచ్చ పాండు పాల్గొన్నారు.అలాగే యువజన విభాగం నుండి అనూప్, రాజశేఖర్, శ్రీనాథ్, మురళి, ప్రవీణ్, సాయి కిరణ్; మహిళా విభాగం నుండి నజ్రిన్ సుల్తానా, సౌభాగ్య, వనజ; సోషల్ మీడియా కన్వీనర్ మురళి మరియు డివిజన్ అధ్యక్షులు కాసుల నందం, నీల రమేష్, బిక్షపతి, రాజు, దిలీప్ తదితరులు పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

# మాగనూరు మండలంలో వరి కొనుగోలు కేంద్రలు ప్రారంభం



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం శనివారం. మంత్రి వాకిటి. శ్రీహరి అన్న ఆదేశాల మేరకు ఐకేపీ మహిళా సంఘాల ద్వారా మండలంలోని వివిధ గ్రామాలు మంది పల్లి , గుర్రావు లింగంపల్లి, నెరగడం దొడ్డి, నేరడగం , ఉజ్జల్లి, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మరియు వివిధ గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మక్తల్ మార్కెట్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ , శంకర్ లింగం మాజీ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, శివరాం రెడ్డి, కృష్ణమూర్తి, పాల్గొని ప్రారంభించారు. మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు అగ్రికల్చర్ అధికారులు, రైతులు ,ఐకెపి సిబ్బంది ఏపీఎం . జీవరత్నం, ఆంజనేయులు కుర్మయ్య, పి .బాబు గ్రామస్తులకు యువకులకు పాల్గొన్నారు

# బీరప్ప ఆలయం వద్ద విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారానికి చర్యలు.

**16వ వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని..**




**మన మహతి న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

మక్తల్ మున్సిపాలిటీ 16 వార్డు పరిధిలోని బీరప్ప ఆలయం వద్ద దశాబ్దాల తరబడి నెలకొని ఉన్న విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించే దిశగా స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని కీలక చర్యలు చేపట్టారు.ఇందులో భాగంగా శనివారం ఉదయం బీరప్ప ఆలయం వద్ద విద్యుత్ అధికారులు సిబ్బంది స్థానిక నాయకులతో కలిసి విద్యుత్ లైన్ల సమస్యను పరిశీలించారు. మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో... వీలైనంత త్వరగా విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించాలని విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. అతి తొందరలో విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించి, బీరప్ప ఆలయం వద్ద సజావుగా పూజా కార్యక్రమాలు, పండగలు జరుపుకునేందుకు చర్యలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. దశాబ్దాల తరబడి నెలకొని ఉన్న విద్యుత్ లైన్ల సమస్యను గతంలో ఎవరూ పట్టించుకోలేదని, మంత్రి వాకిటి శ్రీహరి చొరవతో స్థానిక వార్డ్ కౌన్సిలర్ అల్కూరి పావని విద్యుత్ లైన్ల సమస్యను పరిష్కరించేందుకు శ్రీకారం చుట్టడంతో... ఆలయ కమిటీ సభ్యులు మంత్రి వాకిటి శ్రీహరితోపాటు వార్డు కౌన్సిలర్ కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కూరి రవి కుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, విద్యుత్ సిబ్బంది మల్లేష్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబంలో జన్మించిన క్రీడా మణిదీపం మోయిజ్ కు అభినందనల వెల్లువ:-

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం. అంతర్జాతీయ సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం. ఆ సమాన ప్రతిభతో బంగారు పథకం సాధింపు అభినందిస్తూ అరసం వ్యక్తం చేసిన తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం తాండూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డిలు నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికీ క్రీడా పటిమ అన్నది ఎవరి సొంతం కాదని మోహిజ్ అనే యువ క్రీడాకారుడు తన క్రీడా పటిమను సాధిస్తూ ఇంతింతై వటుడింతై అన్న విధంగా మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటుతూ అంతర్జాతీయ సీనియర్ షూటింగ్ వాల్ పోటీలలో ఇండియా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ బంగారు పతకం సాధించినటువంటి క్రీడా మణిదీపం మోయిజ్ అంటూ కొనియాడుతూ అభినందనలు, ఆశీస్సులు అందజేశారు .తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలం, తాండూర్ పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డిలు.వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణవాసి ఎండి. మోహిజ్ ఇంటర్నేషనల్ సీనియర్ షూటింగ్ బాల్ పోటీలకు ఇండియా జట్టు కు ఎంపికై, ఈ నెల 8 నుండి 10 వరకు నేపాల్ కాట్మండు లో జరిగిన అంతర్జాతీయ షూటింగ్ బాల్ పోటీలలో పాల్గొని, క్రీడా ప్రతిభను చాటి గోల్డ్ మెడల్ సాధించిన



సందర్భంగా శనివారం తాండూరు పట్టణంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు పిఈటి అద్యతన జరిగిన ఎండీ. మోయిజ్ బంగారు పతకం విజేత అభినందన సభ నిర్వహించారు. ఇట్టి సభకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బి.గోపాలము, తాండూర్ పట్టణం మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డిలు అంతర్జాతీయ బంగారు పతకం విజేత మోహిజ్ కు ట్రోఫీ ,బంగారు పతకం, మెరిట్ సర్టిఫికెట్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా బి.గోపాలం మాట్లాడుతూ అతి పేద కుటుంబంలో జన్మించిన మోయిజ్ అంతర్జాతీయ సీనియర్ షూటింగ్ బాల్ పోటీలలో ఇండియా జట్టు తరుపున ఆడి బంగారు పథకాన్ని సాధించడం గొప్ప విశేషమని, మన తెలంగాణకు తాండూరు పట్టణానికి కీర్తి ప్రతిష్టలు పెంచారని మునుముందు ఇంకా ఒలంపిక్ క్రీడలలో పాల్గొనడానికి కృషి చేయాలని ఆయన తెలిపారు.బి. గోపాలంనకు ఘన సన్మానం :- ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.గోపాలమును మున్సిపల్ చైర్ పర్సన్ నీరజారెడ్డి మెమెంటో, శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎండి. వహీం, వికారాబాద్ జిల్లా షూటింగ్ బాల్ ప్రధాన కార్యదర్శి పిఈటి రాములు, స్థానిక పీఈటీలు బాలమణి, గోపిక, రవీందర్ రెడ్డి, జ్యోతి, తల్లిదండ్రులు, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు

# బడిఈడు పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలి: ఎంఈఓ బాలాజీ పిలుపు

**మన మహతి న్యూస్ సుజాత నగర్**



సుజాతనగర్ మండలం సర్వారం గ్రామంలోని గోపతండ ఎంపీపీఎస్ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ఎంఈఓ బాలాజీ,ఎంపీపీఎస్ గోపతండ హెడ్‌మాస్టర్ జి.రాజారావు,బిక్కు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రచార ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులను చైతన్య పరిచారు. బడిఈడు వయస్సు గల ప్రతి చిన్నారిని ప్రభుత్వ పాఠశాలలో తప్పనిసరిగా చేర్పించాలని ఎంఈఓ బాలాజీ, పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాం వంటి అనేక సదుపాయాలు అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాలను వినియోగించుకొని తమ పిల్లల భవిష్యత్తును బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో , ఉపాధ్యాయులు స్థానిక గ్రామస్థులతో కలిసి బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# సఫిల్‌గూడ, ఉత్తమ్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పై నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు పలు ఆందోళనకర అంశాలను వెలుగులోకి తీసుకువచ్చాయి.



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి :-**



మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో వైద్య రంగంలో జరుగుతున్న తీవ్రమైన ఉల్లంఘనలపై జిల్లా అధికార యంత్రాంగం మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. సఫిల్‌గూడ, ఉత్తమ్‌నగర్ ప్రాంతంలో కొనసాగుతున్న "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పై నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు పలు ఆందోళనకర అంశాలను వెలుగులోకి తీసుకువచ్చాయి.ఇదే కేంద్రం గతంలో "శ్రీ వెంకటేశ్వర స్కిన్, హెయిర్ అండ్ కాస్మెటాలజీ క్లినిక్" పేరిట నమోదు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తూ, 02.09.2024న నిర్వహించిన తనిఖీల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం మరియు అలోపతి చట్టం--2010కు వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు గుర్తించబడింది. 2019 జూలై నుండి నడుస్తున్న ఈ కేంద్రం తప్పుడు మరియు నకిలీ పత్రాలు సమర్పించినట్లు తేలడంతో అప్పట్లో సీజ్ చేయబడింది.

అయితే అదే యాజమాన్యం, "శ్రీ వెంకటేశ్వర వెల్‌నెస్ సెంటర్" పేరుతో మళ్లీ రిజిస్ట్రేషన్ (రిజి. నెం: 2306/2024) పొందినప్పటికీ, ఫిర్యాదుల నేపథ్యంలో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ డా. సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో నిర్వహించిన తాజా తనిఖీల్లో మరింత తీవ్రమైన ఉల్లంఘనలు బయటపడ్డాయి.తనిఖీలలో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఎస్. సుజితకు తగిన వైద్య అర్హతలు లేకపోయినా బోటాక్స్, పి.ఆర్.పి., లేజర్ హెయిర్ రిమూవల్, ఫిల్లర్స్, థ్రెడ్ లిఫ్ట్స్, మెసోథెరపీ వంటి సున్నితమైన వైద్య ప్రక్రియలను అనధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఇవి ప్రజల ఆరోగ్యానికి ప్రత్యక్ష ప్రమాదాన్ని కలిగించే సేవలుగా అధికారులు స్పష్టం చేశారు.

పేషెంట్ల నుండి ఒక్కో సిట్టింగ్‌కు రూ.18,000 వరకు వసూలు చేస్తూ, మొత్తం ప్యాకేజీల రూపంలో పెద్ద మొత్తాలను ముందుగానే వసూలు చేస్తున్నట్లు బాధితులు వెల్లడించారు. ఇది వైద్య నైతికతకు విరుద్ధమేకాకుండా, ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేయడం అని అధికారులు పేర్కొన్నారు.

ఈ చర్యలు నేషనల్ మెడికల్ కమిషన్ చట్టంలోని సెక్షన్లు 20, 22, 34, 54కు వ్యతిరేకంగా ఉండటంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతను తీవ్రంగా ప్రమాదంలోకి నెట్టుతున్నాయని నిర్ధారించబడింది. దీంతో ఆ కేంద్రాన్ని వెంటనే సీజ్ చేయడం జరిగింది.

అదేవిధంగా, ఏఎస్ రావు నగర్‌లోని "ట్రైకోవియా హెయిర్, స్కిన్ అండ్ లేజర్ క్లినిక్" పై తనిఖీలలో, డా. నాజియా పేరుతో నడుస్తున్న ఈ కేంద్రంలో డా. ప్రణవి ( బి డి ఎస్) స్కిన్ మరియు ఫేస్ సంబంధిత వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించారు. ఆమెకు ఆ సేవలు నిర్వహించడానికి అవసరమైన అర్హతలు లేకపోవడంతో ఆ క్లినిక్‌ను కూడా సీజ్ చేశారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి హెచ్చరిక:"కేవలం రిజిస్ట్రేషన్ ఉండటం సరిపోదు. ప్రతి వైద్య సేవలు తగిన అర్హతలు కలిగిన వైద్యులచే, చట్టబద్ధ నిబంధనల ప్రకారం మాత్రమే అందించాలి. ఉల్లంఘనలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదు" అని హెచ్చరించారు....

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ, ఇండి కూటమి అడ్డంకి-ఏప్రిల్ 17 దేశ చరిత్రలో చీకటి రోజు

**- బిజెపి రాష్ట్ర నాయకులు డా.బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా**

మక్తల్ నియోజకవర్గం.సామాన్య మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టకుండా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మరియు ఇండి కూటమి చేస్తున్న కుట్రలను చూడండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును అడ్డుకుంటున్న వారసత్వ రాజకీయాలను గమనించండి.బిల్లు'ను వ్యతిరేకించడం ద్వారా తమ మహిళా వ్యతిరేక వైఖరిని ప్రతిపక్షాలు మరోసారి బహిర్గతం చేసుకున్నాయి.బయట మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పే ఈ పార్టీలు, పార్లమెంట్ సాక్షిగా మహిళా హక్కులను కాలరాయడం వారి వక్ర నీచ హీన బుద్ధికి నిదర్శనం.

నారీమణుల ఎదుగుదలనే ఓర్వలేని వీరి అహంకారానికి మహిళాలోకం త్వరలోనే గట్టి బుద్ధి చెప్తుందని హెచ్చరించారు.

మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్న తీరు దేశమంతా చూసిందని, మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ దాని మిత్రపక్షాలు మోకాలడ్డు పెడుతున్నవని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి విమర్శించారు.



చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వమ్ లోక్సభలో ప్రవేశపెట్టిన బిల్లు పై కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరును ఆయన ఒక ప్రకటనలో ఎండగట్టారు.

మహిళా సాధికారత దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని బిల్లుకు మద్దతు తెలిపాల్సిన సమయంలో ఇండియన్ కాంగ్రెస్ మరియు ఇండి కూటమి పార్టీలు తమ వక్రబుద్ధి చూపిస్తూ మహిళా బిల్లును నీరు కార్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. సభలో విమర్శలు చేస్తూ గందరగోళానికి గురిచేస్తూ బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్ పార్టీ తీరును మహిళా లోకం క్షమించదని ధ్వజమెత్తారు. దేశ చరిత్రలోనే ఏప్రిల్ 17 ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. ప్రధాని నరేంద్ర మోదీ కి,ఎన్డీయే కూటమికి మరింత పేరు వస్తుందని వ్యతిరేకించడం సమంజసం కాదన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంలో మహిళల భాగస్వామ్యం కీలకమని గుర్తిస్తూ సదుద్దేశంతో ఈ బిల్లును తీసుకువచ్చిన నేపథ్యంలో బిల్లును వీగిపోయేలా చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. బిజెపి అధిష్టానం నిర్ణయం మేరకు మున్ముందు కార్యాచరణ ప్రకటిస్తామని ఈ సందర్భంగా బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి గారు తెలిపారు.

# సంగారెడ్డిలో జనగణన--2027 శిక్షణ ప్రారంభం.







**సంగారెడ్డి, ఏప్రిల్ 18,మన మహతి న్యూస్** :సంగారెడ్డి పట్టణంలోని స్థానిక గర్ల్స్ జూనియర్ కాలేజీలో జనగణన--2027 కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ సెషన్లు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని జిల్లా అదనపు కలెక్టర్ మాధురి ప్రారంభించారు.మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 212 నూదీల కోసం మొదటి విడతలో భాగంగా ఈరోజు 124 మంది ఎన్యుమరేటర్లు, 24 మంది సూపర్‌వైజర్లకు శిక్షణ అందిస్తున్నారు. రెండవ విడత శిక్షణ కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుంచి మిగిలిన సిబ్బందికి ప్రారంభం కానుంది.

ఈ కార్యక్రమంలో చార్జ్ ఆఫీసర్ ఢ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీకాంత్, ఇంద్రసేన రెడ్డి, ఫీల్డ్ ట్రైనర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. జనగణన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మార్గదర్శకాలు, డేటా సేకరణ పద్ధతులు మరియు ఫీల్డ్ స్థాయిలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై ఈ శిక్షణలో వివరంగా అవగాహన కల్పిస్తున్నారు.

# గణ నియంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ఆదేశాల మేరకు చలి వేంద్రం,కార్యక్రమాన్ని ప్రారంభోత్సవం జరుపుకోవటం జరిగింది....






**ఖమ్మం జిల్లా 18 మార్చి మహతి న్యూస్ ఎస్ సుధాకర్**

చలి వెంద్ర కార్యక్రమాన్ని పోలిశెట్టిగూడెం గ్రామ పంచాయతి సర్పంచి కల్లెం జనరెడ్డి, సెక్రెటరీ దానియకుల రజిత ఢ ప్రజల సమక్షంలో చలి వెంద్రాన్ని ఏర్పాటు చేయటమ్మ జరిగింది. ప్రతి రోజు ఎండలు విపరీతమ్మగా పెర్గటం వలన పోలిశెట్టిగూడెం గ్రామ చీవరణ ప్రయాణికులకి ఢ పనులకి పోయి వచ్చేవాళ్లకి దాహం తీర్చుకోవటానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది

# షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు.





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహతి న్యూస్ ప్రతినిధి:-**

షామీర్పేట్ మండలంలోని తూముకుంట జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను శనివారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్లో ప్రైమరీ , హై స్కూల్ ఉన్నందున ప్రాధాన్యత క్రమంలో విద్యార్థులకు కనీస సదుపాయాలు అందించాలని అన్నారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు కావాలని ప్రిన్సిపల్ అడగగా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ప్రతిపాదనలు పంపాలని సూచించారు. తరగతి గదులను కంప్యూటర్ ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. నీటి ఎద్దడి చాలా ఉందని మున్సిపల్ వాటర్ సరిపోవడం లేదని బోర్ వేయించాలని ప్రిన్సిపల్ కోరగా సంబంధిత అధికారులకు తెలియజేసి బోర్ వేయించాలని ఆదేశించారు. అత్యవసరమైన మరమ్మత్తులు ముందుగా చేయించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో విజయ్ కుమారి, షామీర్పేట్ తాహసిల్దార్ సుచరిత , స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**హైదరాబాద్, ఏప్రిల్ 18: మహతి న్యూస్ ప్రతినిధి :-**

99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు తీరుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు రాష్ట్రవ్యాప్తంగా "వెల్ఫేర్ వీక్" నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ రోజువారీ షెడ్యూల్‌ను వివరించారు:

1. ఏప్రిల్ 20: అన్ని వెల్ఫేర్ విద్యాసంస్థల్లో వంటశాలలు, శానిటేషన్ పై సమగ్ర శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలి. అధికారులు విద్యాసంస్థలను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలి.
2. ఏప్రిల్ 21: వెల్ఫేర్ విద్యార్థుల కోసం క్విజ్, డిబేట్, చిత్రలేఖనం వంటి పోటీలతో టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలి.
3. ఏప్రిల్ 22: హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో అవసరమైన మరమ్మతులపై దృష్టి పెట్టి అంచనాలు సిద్ధం చేసి, తగిన అనుమతులు తీసుకుని, వేసవి సెలవుల్లో పనులను పూర్తి చేయాలి.
4. ఏప్రిల్ 23: తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాలు ( పి టి ఎం ఎస్) నిర్వహించి ప్రతిభావంతులైన విద్యార్థులను సత్కరించాలి. విద్యా ప్రతిభను ప్రోత్సహించాలి.
5. ఏప్రిల్ 24: యువత కోసం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, ఉపాధి అవకాశాలను పెంపొందించే ప్రభుత్వ పథకాలను వివరించాలి.





6. ఏప్రిల్ 25: విద్యార్థుల కోసం క్రీడలు, కళలు, సంగీతం, డిజిటల్ లిటరసీ, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలతో సమ్మర్ క్యాంపులు నిర్వహించాలి.
7. ఏప్రిల్ 26: రాష్ట్రవ్యాప్తంగా అన్ని హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో "బడి బాట" కార్యక్రమం నిర్వహించాలి.

జిల్లా కలెక్టర్లు ప్రతి కార్యక్రమం అమలును క్షుణ్ణంగా పర్యవేక్షించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించాలని ఘోష్ సూచించారు. ప్రజాప్రతినిధులను అన్ని కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, తద్వారా విస్తృత ప్రచారం, పారదర్శకత పెరుగుతుందని ప్రణాళిక కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ తెలిపారు. ప్రభుత్వ ప్రధాన పథకాలు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. వ్యవసాయ కార్యదర్శి సురేంద్ర మోహన్, సి ఐ టి ఆర్ సిహెచ్. ప్రియాంక, ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగుల ఉసురు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగులుతుంది : మాజీ చైర్మన్ జి దేవీ ప్రసాద్

హైదరాబాద్ : తెలంగాణలో ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులను ఇబ్బందులపాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉసురు తగులుతుందని ఉద్యోగ సంఘాల జేఏసీ మాజీ నేత , కార్పొరేషన్ మాజీ చైర్మన్ జి దేవీ ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు,ఉపాధ్యాయుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్క హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఉద్యోగులకు 5 డీఎలు పెండింగ్‌లో ఉన్నాయని ,సీపీఎస్ రద్దుపై ఇప్పటి వరకు కమిటీ వేయలేదని విమర్శించారు. ఉద్యోగులకు డిజిటల్ హెల్త్ కార్డులు ఏమయ్యాయని ప్రశ్నించారు. రిటైర్డ్ ఉద్యోగులు 86 మంది చనిపోయారని, రిటైర్డ్ ఉద్యోగులకు చావు పరిష్కారం అయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఉద్యోగులకు ఇవ్వాల్సిన రూ. 14 వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. రిటైర్డ్ ఉద్యోగుకు హైకోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చనిపోయిన రిటైర్డ్ ఉద్యోగులకు కోటి 20 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాచారం ఉద్యోగుల్లో ఆంధ్రా పెత్తనం నడుస్తోందని, ఎక్సైజ్ శాఖలో కమీషనర్ వేధింపులు తట్టుకోలేక తెలంగాణ ఉద్యోగి ఆత్మహత్యాయత్నం చేశారని వెల్లడించారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి మధ్య సోదర బంధం ఉందని, బీజేపీ రాజకీయంతోనే మహిళా రిజర్వేషన్ల అమలు బిల్లు ఆగిపోయింది డీలిమిటేషన్, మహిళా బిల్లును లింక్ చేశారని



# మక్తల్‌లో ప్రశాంతంగా కొనసాగుతున్న మున్సిపల్ ఎన్నికల పోలింగ్

మక్తల్, ఏప్రిల్ 18: మక్తల్ మున్సిపాలిటీలోని ఆరో వార్డుకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా శనివారం పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. ఉదయం 9 గంటల వరకు 20.51 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. మక్తల్ మున్సిపాలిటీలో 16 వార్డులు ఉండగా.. ఆరో వార్డులో బీజేపీ అభ్యర్థిగా చందాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి మహాదేవప్ప పోటీ చేశారు. కానీ ఎన్నికకు ఒక రోజు ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో ఫిబ్రవరి 11న జరగాల్సిన రాష్ట్ర ఎన్నికల సంఘం వాయిదా వేసింది. తిరిగి మక్తల్ మున్సిపాలిటీలోని ఆరో వార్డులో ఎన్నికల నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. బీజేపీ అభ్యర్థి ఎరుకలి



మహాదేవప్ప భార్య సత్తెమ్మ బీజేపీ నుంచి ఆరో వార్డు మున్సిపల్ అభ్యర్థిగా పోటీలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ నుంచి బీరకాయలు మారెప్ప, బీఆర్ఎస్ నుంచి మొగులప్ప ఎన్నికల బరిలో ఉన్నారు.

# పూజ చేస్తుండగా నిప్పంటుకుని.. రిటైర్డ్ ప్రిన్సిపాల్ మృతి



హైదరాబాద్ :హైదరాబాద్‌లోని బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణించారు. వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజు వారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలిింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు.

# మండుతున్న ఎండల్లో చల్లని కబురు, మూడు రోజులు వర్షాలు



హైదరాబాద్ :తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. కొద్ది రోజులుగా ఎండ తీవ్రత పెరిగింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. మండుతున్న ఎండల వేళ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఏపీ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వివరించింది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కాగా.. నాలుగు రోజులు ఈ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. వాతావరణ శాఖ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో వాతావరణ పరిస్థితులపై కీలక అప్డేట్ ఇచ్చింది. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఉపరితల ఆవర్తనం కారణంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఉరుములతో కూడిన మెరుపులు - బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్లు ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముందని అంచనా గా వెల్లడించింది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. కాగా, రాయలసీమ ప్రాంతంలో సోమవారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. వాతావరణ శాఖ తాజా అలర్ట్స్ ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది .రాబోయే 5 రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు వెల్లడించింది.

# బీర్ అమ్మకాల్లో బిగ్ ట్విస్ట్, ఇక కష్టమే

హైదరాబాద్ :వేసవి తీవ్రత పెరుగుతోంది. మద్యం అమ్మకాల్లో బీర్లకు డిమాండ్ అదే స్థాయిలో ఉంది. కొద్ది రోజులుగా బీర్ సేల్స్ రికార్డు స్థాయిలో సాగుతున్నాయి. ఈ ఏడాది మార్చిలో బీర్ల విక్రయాలు 22 శాతం మేర పెరిగాయి. నిరుడు మార్చిలో 39లక్షల బీర్ కేసులు అమ్ముడుపోగా.. ఈ మార్చిలో రికార్డు స్థాయిలో 50.78లక్షల కేసులు అమ్ముడయ్యాయి. గత ఐదేళ్లలో ఇవే అత్యధికం. కాగా.. వచ్చే నెలలో బీర్లకు కొరత ఏర్పడే అవకాశం ఉందనే వాదన వినిపిస్తోంది. వేసవిలో బీర్ల అమ్మకాలు గణనీయంగా పెరుగుతున్నాయి. కొత్త రికార్డులు నెలకొల్పుతున్నాయి. ఈ నెలలో ఇప్పటి వరకు 21లక్షల కేసుల విక్రయాలు జరగడం గమనార్హం. ప్రస్తుతం రోజుకు సగటున 1.70 లక్షల నుంచి 1.80లక్షల వరకు బీరుకేసులు అమ్ముడుపోతున్నాయి.




జనవరి నుంచే బీర్ల అమ్మకాల్లో పెరుగుల కనిపించింది. నిరుడు జనవరిలో 31లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఈ జనవరిలో అవి 34 లక్షలకు పెరిగాయి. గత ఏడాది ఫిబ్రవరిలో 28లక్షల కేసులు మాత్రమే అమ్ముడవగా.. ఈ సారి ఏకంగా 38లక్షల కేసుల విక్రయాలు జరిగాయి. ఎండలు ముదురుతుండటంతో ఫిబ్రవరి చివరి వారం నుంచి బీర్ల విక్రయాలు మరింత పెరిగాయి. మే నెలలో ఇంకా బీర్ల వాడకం పెరిగి.. నీటి కొరత ఏర్పడితే ఉత్పత్తి పడిపోయి బీర్లకు కొరత ఏర్పడే అవకాశం ఉందని ఎక్సైజ్‌శాఖ అంచనావేస్తోంది. బీర్ల తయారీ పరిశ్రమల్లో చాలా వరకు మంజీర నీటిపైనే ఆధారపడతాయి. ప్రస్తుతం ఆ నదిలో నీటిమట్టం భారీగా పడిపోయింది. దీంతో బీరు తయారీ యూనిట్లకు నీటి కష్టాలు మొదలయ్యాయి. ఉత్పత్తి తగ్గితే.. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా చేయలేని పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఎక్కడ కొరత లేకుండా మద్యం డిపోల నుంచి దుకాణాలకు నిరంతరాయంగా సరఫరా చేసేందుకు గత ఏడాదితో పోల్చితే.. 10 నుంచి 12 శాతం అదనపు ఉత్పత్తిని సాధించేలా ఎక్సైజ్‌శాఖ చర్యలు చేపట్టింది. సాధారణంగా ఉంచుతారు.

# ఆ విషయాన్ని సీఎం రేవంత్ ముందే ప్రకటించారు: వేముల వీరేశం

హైదరాబాద్, ఏప్రిల్ 18: మహిళల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి ఉందా అని ప్రభుత్వ విప్ వేముల వీరేశం మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందదని తెలిసి కూడా పార్లమెంట్‌లో పెట్టడం కుట్ర కాదా అని నిలదీశారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజల తరపున సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. బీజేపీ కుట్రలను రేవంత్ పసిగట్టి ఛేదిస్తున్నారన్నారు. రేవంత్ విజన్ ఉన్న నాయకుడంటూ కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాలను అప్రమత్తం చేసిన నాయకుడు రేవంత్ అని అన్నారు. ఇండియా కూటమి ఏకమై దేశాన్ని కాపాడిందని ప్రభుత్వ విప్ తెలిపారు.

మోదీకి కౌంట్ డౌన్ స్టార్ట్ అయిందని ప్రభుత్వ విప్ వ్యాఖ్యలు చేశారు. దక్షిణాది రాష్ట్రాలను బానిసత్వంలోకి నెట్టాలన్న మోదీ కుట్రలు భగ్నమయ్యాయన్నారు. దక్షిణాది రాష్ట్రాల ప్రజలను, పార్టీలను రేవంత్ మేల్కొలిపారని



తెలిపారు. డీలిమిటేషన్, మహిళా బిల్లు వేరువేరని రేవంత్ మొదటి నుంచి చెప్పారని.. రెండు బిల్లులు కలిపి తెస్తే ఆగిపోతాయని రేవంత్ ముందే ప్రకటించారని అన్నారు. మోదీ కుట్రలతో దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రేవంత్ హెచ్చరించారన్నారు. బీజేపీ కుట్రలను నివారించడంలో ఇండియా కూటమి విజయం సాధించిందని వీరేశం తెలిపారు. బీజేపీ కుట్రలను ఛేదించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారన్నారు.

# సీఎం రేవంత్‌ను బద్నాం చేసేందుకు యత్నం.. హరీశ్‌పై ఎంపీ కిరణ్ ఫైర్



హైదరాబాద్, ఏప్రిల్ 18: మాజీ మంత్రి హరీశ్ రావుకు భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. హరీశ్ రావు రోజు ఏదో ఒకటి మాట్లాడి కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. డీలిమిటేషన్ బిల్లును పెట్టి మహిళా బిల్లుగా బీజేపీ ప్రాజెక్ట్ చేసుకుంటోందని అన్నారు. బిల్లును అడ్డుకోవడంలో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చాయన్నారు. బీజేపీ కుట్రలను ఎండగట్టామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి దక్షిణ భారతదేశ ప్రజలను ఏకం చేయడాన్ని హరీశ్ రావు జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు. 'మీ నాయకుడు ఫామ్ హౌస్‌లో ఉన్నారు. మీకు లోక్‌సభలో ఒక్క ఎంపీ లేరు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌కు పిలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వెళ్లారు. దాన్ని హరీశ్ రావు తప్పుపడుతున్నారు. అక్కడ బయ్యారంలో గ్రీన్ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఇద్దరు కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ వినతిపత్రం ఇచ్చారు. ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటామని కళలు కన్నారు. మా మామ తర్వాత నేను సీఎం అవుతా లేకపోతే మా కుటుంబ సభ్యులు అవుతారని హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు.

# ఎన్ రాంచందర్ రావు హౌస్ అరెస్ట్..


హైదరాబాద్ :బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడు ఎన్ రాంచందర్ రావును హైదరాబాద్ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆయనను గృహ నిర్బంధంలో ఉంచారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం ఎదుట నిరసన ప్రదర్శనకు బీజేపీ పిలుపునిచ్చిన నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నారు. పార్లమెంట్ సమావేశాల్లో బిల్లుకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వట్లేదని తెలంగాణ బీజేపీ ఆరోపిస్తోంది. ఆయనతో పాటు మరికొందరు బీజేపీ నాయకులు హౌస్ అరెస్ట్ అయ్యారు .131 రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో తెలంగాణ బీజేపీ నేతలు నేడు ఆందోళనలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. రేవంత్ రెడ్డి నివాసాన్ని ముట్టించాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఈ ఉదయమే హైదరాబాద్ పోలీసులు రాంచందర్ రావు నివాసానికి చేరుకున్నారు. ఆయనను అదుపులోకి తీసుకున్నారు. గృహ నిర్బంధంలో ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయన నివాసానికి చేరుకున్నారు. గృహ నిర్బంధంలో ఉంచడాన్ని రాంచందర్ రావు తప్పు పట్టారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనను తెలియజేయాలని అనుకున్నామని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం తమను అణచివేస్తోందని ఆరోపించారు. తెలంగాణలో పోలీసు రాజ్యం నడుస్తోందని మండిపడ్డారు. గృహ నిర్బంధాలు తమ గొంతుకను అడ్డుకోలేవని తేల్చి చెప్పారు. శుక్రవారం సాయంత్రం బీజేపీ



యువ మోర్చా నాయకులు హైదరాబాద్‌లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ వైఖరిని తప్పుపట్టారు. ఈ పరిణామాల మధ్య బీజేపీ రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. అన్ని జిల్లా కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలను చేపట్టాలని నిర్ణయించింది. లింగ సమానత్వం దిశగా చారిత్రాత్మక ముందడుగును దిగుతున్నాయి.

# తెలంగాణలో మళ్లీ ఎన్నికలు... మోగనున్న నగారా

హైదరాబాద్ :తెలంగాణలో జిల్లా ప్రజాపరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (జడ్పీటీసీ), మండల ప్రజా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల (ఎంపీటీసీ) ఎన్నికలకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత పరిస్థితులు అనుకూలిస్తే మే నెలలో ఈ ఎన్నికలు జరిగే అవకాశముందని భావిస్తున్నారు. దీంతో మరోమారు రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగనుందని చర్చ నడుస్తుంది. ఈ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహణకు గత సెప్టెంబరు 29న నోటిఫికేషన్ విడుదల చేయగా, నామినేషన్లు కూడా మొదలయ్యాయి. అయితే, బీసీ రిజర్వేషన్లపై పిటిషన్ విచారణ కారణంగా రాష్ట్ర హైకోర్టు అక్టోబరు 9న ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ ప్రక్రియ



నిలిచిపోయింది. ఆ తర్వాత హైకోర్టు అనుమతితో గ్రామ పంచాయతీలు, పురపాలక సంఘాలకు ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు. రిజర్వేషన్ల విధానం ప్రకటించిన అనంతరం, హైకోర్టు అనుమతితో మే నెలలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. కాగా ఎస్ఈసీ ఆదేశాల ప్రకారం, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి మినహా అన్ని జిల్లాల కలెక్టర్లు కేంద్ర ఎన్నికల సంఘం నవీకరించిన (10.07.2025 నుండి 05.02.2026 వరకు) జాబితాలోని అదనపు ఓటర్లను గుర్తించాలి. మండలాల వారీగా వారిని సంబంధిత పంచాయతీ, పోలింగ్ కేంద్రాల జాబితాల్లో జత చేయాల్సి ఉంటుంది. ఈ సమాచారం ఆధారంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ పరిధిలోని గ్రామ పంచాయతీలు, పోలింగ్ స్టేషన్ల వారీగా కొత్త జాబితాలు రూపొందించాలి. జిల్లా పంచాయతీ అధికారి ధ్రువీకరించాక, 'సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్' (సీజీజీ) యూజర్ మాన్యువల్ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు ఈ జాబితాలను అనుసంధానించాలని ఎస్ఈసీ పేర్కొంది. అయితే డేటాలో ఏవైనా వ్యత్యాసాలుంటే ఈ నెల 23వ తేదీలోపు ఎన్నికల సంఘానికి నివేదించాలని అధికారులు సూచించారు. ఆమోదం అనంతరం గ్రామాల వారీగా ముసాయిదా జాబితాలు విడుదల వుతాయి. అభ్యంతరాలు స్వీకరించాక తుది జాబితా ప్రకటన, తదుపరి పోలింగ్ కేంద్రాలు, బ్యాలెట్ బాక్స్‌లు, ఇతర ఏర్పాట్లు చేపడతారు. ఇక చివరిసారిగా 2019 మే 6, 10, 14 తేదీల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరిగాయి. ఫలితాలు ప్రకటించాక జూన్‌లో ఎంపీపీ, జడ్పీ చైర్‌పర్సన్‌లను ఎన్నుకున్నారు. గత ఏడాది జూన్‌తో వారి పదవీకాలం ముగియడంతో, అప్పటి నుండి ఆయా స్థానాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. మరోవైపు రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇప్పటికే 566 జడ్పీటీసీ స్థానాలు (అదే సంఖ్యలో ఎంపీపీలు), 5,773 ఎంపీటీసీ స్థానాల ఎస్ఈసీకి సమర్పించింది.

# ఏప్రిల్‌లో మరింత ఎండలు.. రాత్రిపూటా తగ్గని ఉష్ణోగ్రతలు



హైదరాబాద్, ఏప్రిల్ 18: తెలంగాణలో రోజు రోజుకీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఉదయం నుంచే ఎండ తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ఉక్కపోత వాతావరణం పెరిగి రాత్రి పూట కూడా ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. మార్చి చివరి నుంచి సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ మొదటి వారంలో కొన్ని ప్రాంతాల్లో వర్షాల వల్ల కొంత ఉపశమనం లభించినప్పటికీ, ఎండలు మళ్లీ తీవ్రరూపం దాల్చాయి. ప్రస్తుతం సాధారణం కంటే 3 డిగ్రీల వరకు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఏప్రిల్ చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింతగా పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రధాన కారణంగా ఎల్ నినో ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతలు 0.5 నుంచి 1 డిగ్రీ పెరగడంతో ఎల్ నినో ప్రభావం ఏర్పడి, దక్షిణ భారతదేశంపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్ నినో కారణంగా నైరుతి రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉంది. వేసవి కాలం మరింత తీవ్రంగా ఉండవచ్చని వాతావరణ జారీ చేసింది.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com